తిరుపతి పౌరసమాజం ఆధ్వర్యంలో చర్చాగోష్టి


సూళ్లూరుపేటలో...

తిరుపతిలో...

తొట్టంబేడులో..

ఎక్కడికక్కడ అరెస్టులతో...

టిడిపి బంద్ భగ్నం

మాజీ మంత్రి పరసారత్నం నిరశనదీక్ష
ప్రధాన నాయకత్వం గృహనిర్బంధంలోనే
ప్రైవేట్ స్కూల్స్ స్వచ్ఛంద సెలవు

ప్రజాశక్తి - యంత్రాంగం

చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్‌ను నిరసిస్తూ రాష్ట్ర బంద్‌కు టిడిపి శ్రేణులు బంద్‌కు యత్నించగా అధికార వైసిపి పోలీసులను ఉసిగొల్పి ఎక్కడికక్కడ అరెస్టులు చేసింది. ప్రైవేట్ స్కూల్స్ ముందుగానే బంద్ నేపథ్యంలో సెలవు ప్రకటించారు. అలాగే ఎస్వీయూలో జరగాల్సిన పీజీ సెమిస్టర్ పరీక్షను బంద్ నేపథ్యంలో వాయిదా వేశారు. ఉదయం 10 గంటల్లోపు కొంత బంద్ ప్రభావం కనిపించినా ఆ తరువాత యథాతథంగానే కార్యకలాపాలు జరిగాయి. టిడిపి నాయకులను గత మూడు రోజులుగా గృహనిర్బంధాలు చేయడం, సాహసించి ఎవరైనా రోడ్డుపైకి వస్తే వెంటనే అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

తిరుచానూరులో.. తనపల్లి క్రాస్ వద్ద మంటలు రాజేస్తూ నిరసన జరిగింది. రిమాండ్‌కు కారణమైన నివేదిక పూర్తిగా ఫ్యాబ్రికేటెడ్ అని పులివర్తి సుధారెడ్డి అన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. పోలీసులు అరెస్టు చేసి నిరసనను విరమింపజేశారు. **రామచంద్రాపురంలో..** వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు. వాహనాల రాకపోకలు ఆగిపోయాయి. టిడిపి, జనసేన నాయకులు రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేశారు. ఎస్ఐ గిరిబాబు సిబ్బందితో బలవంతంగా అరెస్టు చేసి స్టేషన్‌కు తీసుకెళ్లారు టిడిపి అధ్యక్షులు ఎం.తిరుమలరెడ్డి, జనార్ధన్‌చౌదరి, ఉమాపతినాయుడు పాల్గొన్నారు. **తొట్టంబేడులో..** టిడిపి నేతలను పోలీసులునిర్బంధించారు. ఉదయం నుంచి రాత్రి వరకూ స్టేషన్‌లోనే ఉంచుకుని అనంతరం విడుదల చేశారు. మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడును తెల్లవారుజామునే స్టేషన్‌కు తరలించారు. మండల నాయకత్వం అంతా స్టేషన్‌లోనే ఉంది. **పుత్తూరుటౌన్‌లో..** టిడిపి అభ్యర్థి గాలి భానుప్రకాష్ ఆధ్వర్యంలో బంద్ నిర్వహించి అంబేద్కర్ విగ్రహం ఎదుట ధర్నా నిర్వహించారు. శాంతియుతంగా నిరసన ర్యాలీ చేస్తామని చెప్పినా వినకుండా పోలీసులు గాలి భానుప్రకాష్‌ను అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.

సూళ్లూరుపేటలో.. టిడిపి కార్యాలయం ఎదుట మాజీ మంత్రి పరసారత్నం, టిడిపి జిల్లా కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహారదీక్ష మూడో రోజుకు చేరుకుంది. సోమవారం జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఉయ్యాల ప్రవీణ్ మద్దతు ప్రకటించారు. శాంతియుత ర్యాలీని చెదరగొట్టి నాయకులను స్టేషన్‌కు తరలించారు. **కోటలో..** సోమవారం టిడిపి శ్రేణులు పలుచోట్ల బస్సులను అడ్డుకున్నారు. వైకాపాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద బంద్ జరిపిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. షేక్ జలీల్ అహ్మద్, షేక్ శంషుద్దీన్, సురేష్, కందల బాలకృష్ణ, తిరుమూరు మురళి పాల్గొన్నారు. **పాకాలలో..** చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి పులివర్తి నాని కుమారుడు పులివర్తి వినీల్, మండల అధ్యక్షులు బోయపాటి నాగరాజు నాయుడులను పాకాలలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. **బాలాయపల్లిలో..** మండల అధ్యక్షులు రాయిమస్తాన్ నాయుడు, పెంచలకోన ట్రస్టు బోర్డు మాజీ సభ్యులు రాయిసత్యమ్మనాయుడు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. పోలీసులు అధికార పార్టీకి కొమ్ముగాస్తున్నారని మండిపడ్డారు. షాపులను మూసేసి బంద్‌కు మద్దతు ప్రకటించారు. బంద్ ప్రశాంతంగా కొనసాగింది. **నాయుడుపేటలో..** వైసిపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మాజీ ఎంపి నెలవల సుబ్రమణ్యం అన్నారు. మూడు రోజులుగా పార్టీ నాయకులను డిఎస్‌పి రాజగోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో హౌస్ అరెస్టు చేశారు. సోమవారం పట్టణ అధ్యక్షులు కండల క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ చేస్తుండగా అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. **పిచ్చాటూరులో..** క్లస్టర్ ఇన్‌ఛార్జి డి.ఇళంగోవన్‌రెడ్డి ఆధ్వర్యంలో సిఎం దిష్టిబొమ్మను ఊరేగించి దహనం చేశారు. మూడియూరు పంచాయతీలో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో రోడ్డు దిగ్బంధం చేసి ధర్నా నిర్వహించారు.

రేణిగుంటలో.. శాంతియుత ర్యాలీ చేస్తుండగా అరెస్టు చేయడంతో పోలీసు స్టేషన్ ఎదుటే నిరసన కొనసాగించారు. మండల అధ్యక్షులు మునిచంద్రారెడ్డి, మహబూబ్‌బాషా, పుష్పనాథన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఎస్‌ఐ ఈశ్వర్ స్టేషన్ బయట నాయకులను బలవంతంగా లోనికి తీసుకెళ్లారు. **గూడూరులో..** నాయకులను కట్టపురిశెట్టి హౌస్ అరెస్టు చేయడం మండిని కాదని మాజీ ఎంఎల్‌ఏ పాశం సునీల్‌కుమార్ అన్నారు. పాన్‌బ్రోకర్స్, జ్యూయలరీ షాపులు, ఎలక్ట్రికల్ షాపింగ్ కాంప్లెక్స్ వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేశారు. ప్రైవేట్ విద్యాసంస్థలు మూతబడ్డాయి. నాయకులు వెంకటేశ్వరరావు, లీలావతి, భారతి, సుబ్బమ్మ పాల్గొన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్‌రావును సిఐ హజరాత్‌బాబు హౌస్ అరెస్టు చేశారు. వైసిపి నియంతృత్వ పోకడలను ఆయన మండిపడ్డారు.

ఎన్టీఆర్ ఆత్మ శాంతించింది : పెద్దిరెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తెలుగుదేశం పార్టీ బంద్‌కు పిలుపు ఇస్తే చంద్రబాబు సొంత డెయిరీ హెరిటేజ్ కూడా మూతపడలేదని మంత్రి పెద్దిరెడ్డి ఎద్దేవా చేశారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని, ఇలాంటి కేసులు అన్నీ చాలా ఎదుర్కోవాలని అన్నారు. చంద్రబాబు అరెస్టుకు తాము సంతోషపడటం లేదని, ఎవరైనా సంతోషించారంటే అది ఎన్టీ రామారావు ఆత్మ మాత్రమేనని అన్నారు. చంద్రబాబు సొంత గ్రామంలోనూ షాపులు తెరచుకునే ఉన్నాయన్నారు. తిరుపతిలో విలేకరులతో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.

చట్టానికి ఎవరూ అతీతులు కారు

కోట : చట్టానికి ఎవరూ అతీతులు కారని, తప్పు చేస్తే ఎటువంటి వారి కైనా శిక్ష తప్పదని వైసిపి తిరుపతి పార్లమెంటు మైనారిటీ కార్యదర్శి, ఎంపిటీసీ షేక్.మొబీన్ భాష అన్నారు.

గూడూరు టౌన్‌లో.. రాజ్యాంగాన్ని, వ్యవస్థలను అపహాస్యం చేసిన చంద్రబాబుకు తగిన శిక్షే పడిందని ఎంఎల్‌సి మేరిగ మురళీధర్ అన్నారు. చంద్రబాబు ఇకనైనా సత్‌ప్రవర్తనతో మెలగాలన్నారు.

144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు : ఎస్‌పి

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుపతి నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా సెక్షన్ 144, 20 పోలీసు యాక్ట్ అమల్లో ఉందని ఎస్‌పి పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో సభలు, సమావేశాలు లేదా ర్యాలీలు నిర్వహించదలిచిన వారు రాతపూర్వకంగా సంభందిత పోలీసు అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. యాత్రికులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీసులు ముందస్తు చర్యలలో భాగంగా, తిరుపతి జిల్లా అంతటా పికెట్స్ నిర్వహించారు.

తిరుపతి అభివృద్ధికి టిటిడి నిధులే శరణ్యం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి అభివృద్ధి, మెరుగైన పారిశుధ్య నిర్వహణకు టిటిడి నిధులే శరణ్యమని, టిటిడి నుంచి ఆర్థిక వనరులు సమకూర్చే బాధ్యతను ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డికి అప్పగించాలని తిరుపతి పౌరసమాజం ఏకగ్రీవంగా తీర్మానించింది. తిరుపతి పరిశుభ్రత, అభివృద్ధిపై తిరుపతి పౌరసమాజం ఆధ్వర్యంలో సలహాలు, సూచనల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టింది. తిరుపతి సింధూరి పార్కు హోటల్లో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి శ్వేత విశ్రాంత సంచాలకులు భూమన్ సమన్వయకర్తగా వ్యవహరించారు. తిరుపతి ఎంఎల్ఎ భూమన కరుణాకర్‌రెడ్డి టిటిడి ఛైర్మన్ కావడం తిరుపతి అభివృద్ధికి బాగా కలిసొచ్చే అంశమని అభిప్రాయం వ్యక్తంచేశారు. సిపిఐ నేత బి.తులసేంద్ర మాట్లాడుతూ నగరంలో ఐదు లక్షల మంది జనాభాతో పాటు ప్రతిరోజూ సగటున లక్ష మంది యాత్రికులు విచ్చేస్తున్న కారణంగా సిబ్బందికి పనిభారం పెరిగిందన్నారు. ఈ కారణంగా అదనపు సిబ్బందిని నియమించుకోవాలన్నారు. డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పారిశుధ్యపనుల నిర్వహణ కోసం ప్రస్తుతం 1105 పోస్టులే మంజూరయ్యాయని, ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా శుభ్రం చేసేందుకు పరిశీలిస్తున్నామన్నారు. పారివృధ్య పనుల నిర్వహణకు అదనంగా 1678 మంది సిబ్బంది అవసరమని భావిస్తున్నామన్నారు. పారిశుధ్య పనులను టిటిడికి అప్పగించాలన్న ఆలోచన నగర పాలక సంస్థకు లేదన్నారు. సిపిఎం నాయకులు వి.నాగరాజు, కందారపు మురళి

పౌరసమాజ ఏకగ్రీవ తీర్మానం

మాట్లాడుతూ టిటిడి నిధులను తిరుపతి అభివృద్ధికి ఖర్చు చేయవచ్చని చట్టాలు స్పష్టం చేస్తున్న కారణంగా ఆ దిశగా చర్యలు చేపట్టాలన్నారు. టిటిడి నిధులను దేశమంతటా ఖర్చు చేయరాదని, తిరుపతి అభివృద్ధికే నిధుల వ్యయం పరిమితం చేయాలన్నారు. కాంగ్రెస్ నేత మాంగాటి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి నిర్ణయించాల్సిన అవసరం ఉందన్నారు. టిటిడి ఆలయాలు, విద్యాసంస్థలు, సత్రాలు, ఆస్పత్రుల వద్ద టిటిడినే పారిశుధ్య పనుల నిర్వహణ చేపట్టాలన్నారు. మాకినేని పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ తాగునీటికి శాశ్వత పరిష్కారం అవసరమని, ముఖ్యంగా సోమశిల నుంచి కండలేరు ద్వారా తిరుపతికి ఒక టిఎంసి నుంచి నాలుగు టిఎంసిల మేరకు నీటి సరఫరా సామర్థ్యాన్ని పెంచాలన్నారు. రాజకీయాలకు అతీతంగా స్థానికులంతా ఏకం కావాలన్నారు. డాక్టర్ కృష్ణప్రశాంతి మాట్లాడుతూ తడిపొడి చెత్తను వేర్వేరుగా సేకరించాలన్నారు. టిటిడి దళిత గోవిందం తరహాలో ఆరోగ్య గోవిదం కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. హోటల్స్ అసోసియేషన్ ప్రతినిధి నితిన్ చక్రవర్తి మాట్లాడుతూ నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన పన్నులను సకాలంలో చెల్లించి సహకరిస్తామన్నారు. విశ్రాంత హెల్త్ ఆఫీసర్ భీష్మయ్యనాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని తీసుకుని అందులో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బలరామరాజు, బిఆర్ఎస్ నేత ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు శ్రీవారి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

మధ్యాహ్నం వరకు సర్వదర్శనం నిలిపివేత

ప్రజాశక్తి - తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు సాలకట్ల బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళవారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఉదయం 6 నుండి 11 గంటల వరకు ఈ ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. మధ్యాహ్నం 12 గంటల తరువాత భక్తులను దర్శనానికి అనుమతిస్తారు. ఈ కారణంగా నిర్వహించే అష్టదళపాదపద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది.

దేశం సుభిక్షంగా ఉండాలనే వరుణయాగం

తిరుపతి సిటి : వరుణయాగంతో రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని, శ్రీవారి ఆశిస్సులతో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. శ్రీనివాస మంగాపురం ఆలయంలో అష్టోత్తర శత కుండాత్మక మహాశాంతి వరుణయాగం ముగింపు సందర్భంగా ఈవో ఎవి ధర్మారెడ్డితో కలిసి గోపూజ చేశారు. జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆనవాళ్లు రహదారులే : టిటిడి ఛైర్మన్

తిరుపతి టౌన్ : ఏ ఊరైనా అభివృద్ధి చెందాలంటె మెరుగైన రహదారుల నిర్మాణాలు చేపట్టడమేనని టీటీడీ ఛైర్మన్, తిరుపతి శాసనసభ్యులు భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 22వ డివిజన్, 50వ డివిజన్లో నూతనంగా నిర్మించిన నాలుగు సిమెంట్ రోడ్డులను సోమవారం సాయంత్రం టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి ముఖ్య అతిథిగా, తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె. బాబు, 22వ డివిజన్ కార్పొరేటర్ సునీత, 50వ డివిజన్ కార్పొరేటర్ బోకం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

'స్పందన'కు 40 ఫిర్యాదులు

తిరుపతి సిటీ : పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 40 ఫిర్యాదులు అందాయి. స్పందన కార్యక్రమం ద్వారా వచ్చిన ప్రజా సమస్యలకు, మొదటి ప్రాధాన్యత..త్వరగా పరిష్కరించే విధంగా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఎస్పీ కార్యాలయానికి రాలేని ప్రజలు మీ పరిధి పోలీస్ స్టేషన్ల యందు కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. సోమవారం ఏ ఎస్ పి విమల కుమారి నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

ఘనంగా అటవీ అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

జాతీయ అటవీ అమరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్ర ప్రదేశ్ అటవీ శాఖ, యస్.వి.జూపార్క్ లో అటవీ అమరుల జ్ఞాపకార్థ స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీసీసీఎఫ్ మధుసూధన రెడ్డి, స్టేట్ వెల్డ్ ఫర్ వార్డెన్ గంగరాజు, అటవీశాఖ సిబ్బంది సమక్షంలో అటవీ అమరవీరులకు నివాళులు అర్పించారు. సహజ సంపదను కాపాడుకోవడంలో తమ ప్రాణాలను పనంగా పెట్టిన 23 మంది అటవీ సిబ్బంది ప్రదర్శించిన అపారమైన అంకిత భావం, వారి నిస్వార్థతను కొనియాడారు. సిసిఈ నాగేశ్వర రావు, యశోద,. జూ పార్క క్యూరేటర్ సెల్వం పాల్గొన్నారు

మాతమ్మ ఆలయానికి రూ.50వేలు విరాళం

తిరుపతి రూరల్ : చిన్నగొట్టిగల్లు మండలం చిగరాల చెరువులో శ్రీ మాతమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. సోమవారం తుమ్మలగుంటలోని ఆయన నివాసం వద్ద ఆలయ నిర్వాహకులకు విరాళం నగదు మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నగొట్టి గల్లు సర్పంచ్ మనోహర్, భాస్కర్ రెడ్డి, నిర్వహకులు జగన్నాథం, సురేంద్ర ,రామచంద్ర పాల్గొన్నారు.

మహతిలో ఘనంగా రంగస్థలి కళా ఉత్సవాలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

మహతి కళాక్షేత్రంలో గత మూడు రోజులుగా ఘనంగా రాయల సీమ రంగస్థలి ఆధ్వర్యంలో శ్రీకష ్ణదేవరాయల కళా ఉత్సవాలలో భాగంగా 33వ జాతీయ సాహితి , సంగీత , నత్య ప్రదర్శనలలో భాగంగా ప్రదర్శించిన , ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. స్మార్ట్ తిరుపతి సమగ్ర తెలుగు మాసపత్రిక ఎడిటర్ మునస్వామి (బుజ్జి) కి సేవారత్న ను అందజేశారు. మూడు సంవత్సరాలుగా ఉభయ రాష్ట్రాలలో శ్రీ అనురాగ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిరాశ్రయులకు , అభాగ్యులకు సేవలు అందించిన మునస్వామి దంపతులను రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ , కార్యదర్శి కే. ఎన్. రాజా లు సత్కరించారు.

18న శ్రీనివాస సేతు ప్రారంభం : కమిషనర్

తిరుపతి టౌన్ : ఈనెల 18వ తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి శ్రీనివాస సేతును ప్రారంభిస్తారని, ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కమిషనర్ హరిత ఆదేశించారు. సోమవారం స్మార్ట్ సిటీ, పోలీస్, ఏ ఈ కామ్, ఆఫ్కాన్స్ ప్రతినిధులతో కమిషనర్ సమావేశమై సమీక్షించారు. 12న ట్రయల్‌రన్‌కు సిద్ధం చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్ చంద్రమౌలీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, ట్రాఫిక్ డిఎస్పీ నరసప్ప, ఏ ఈ కామ్ ప్రతినిధి బాలాజీ, ఆఫ్కాన్స్ ప్రతినిధి రంగస్వామి, మేనేజర్ చిట్టిబాబు, తదితరులు ఉన్నారు.



ఎస్ఆర్ఎం ఫిజియోథెరపీ విద్యార్థులకు గిన్నిస్ అవార్డు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

చెన్నైలోని ఎస్ఆర్ఎం మెడికల్ కాలేజీకి చెందిన ఫిజియోథెరపీ విద్యార్థులు గిన్నీస్ వరల్డ్ రికార్డు సాధించారు. ఫిజయో రన్ 2023లో ఎక్కువ మంది విద్యార్థులు టార్చ్ ముగింపు కార్యక్రమంలో పాల్గొని, ఎక్కువ మంది ఫ్లేమ్ టార్చ్‌ను వెలిగించినందుకు గిన్నీస్ రికార్డు లభించింది. దాదాపు 2350 కిలోమీటర్ల పాటు 80మంది విద్యార్థులు టార్చ్‌ను వెలిగించారు. 'గుడ్ హెల్త్–వెల్ బీయింగ్' అనే నినాదంతో రన్ ప్రారంభమయ్యిందని, మొదటగా టార్చ్‌ను హర్యానా ఎస్ఆర్ఎం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ పరమజిత్ సింగ్ జస్వాల్ ఆగస్టు 30న వెలిగించారన్నారు. ఎస్ఆర్ఎం ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఏ.రవికుమార్ మాట్లాడుతూ సాధన ద్వారా ఏదైనా సాదించవచ్చునన్నారు. ఈసమావేశంలో టిఎన్.సురేష్, ఎస్.పొన్నుస్వామి, నితిన్, మధుసూదన్, నాగర్కర్, వీరగౌతమన్ పాల్గొన్నారు.

యూనివర్సిటీల ఎస్ఎఫ్ఐ స్టేట్ కన్వీనర్‌గా మాధవ్

ప్రజాశక్తి - క్యాంపస్

యూనివర్సిటీలలో కోర్సుల విలీనాన్ని ఆపాలని, అధ్యాపక పోస్టుల భర్తీలో రేషనలైజేషన్ విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ప్రసన్నకుమార్, అశోక్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్వీ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు జరిగిన రాష్ట్ర సదస్సులో పలు తీర్మానాలను ఆమోదించింది. యూనివర్సిటీల విద్యార్థులను ఏకం చేయడానికి కన్వీనింగ్ కమిటీని నియమించింది. రాష్ట్ర యూనివర్సిటీల కన్వీనర్‌గా మాధవ్ (శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం), కోకన్వీనర్‌లుగా ఎంఆర్ నాయక్ (యోగి వేమన), అన్విత్ (సెంట్రల్ యూనివర్సిటీ), ఆదిశేషు (నాగార్జున), కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా 27 మందిని నియమించినట్లు తెలిపారు.

భవిష్యత్ హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వాహనాలదే..!

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) భవిష్యత్తులో అత్యంత అవసరమైన హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ ఉత్పాదకత మరింత పెరుగుతోందని, ఆ దిశగా ప్రభుత్వాలు తగిన నిధుల సహకారం పరిశోదనలకు వెచ్చిస్తున్నాయని ఎన్ఐటి తిరుచ్చి ప్రొఫెసర్ డాక్టర్ పి.రాజ తెలిపారు. సోమవారం తిరుపతి–కరకంబాడీ మార్గంలోని శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్‌లో హైబ్రిడ్ ఎలక్ట్రికల్ వెహికల్స్ బ్యాటరీ మేనేజ్మెంట్ సిస్టంపై విద్యార్థులకు ఆరు రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రికల్ వాహనాల ఇంజినీరింగ్ నిపుణుల ఆవశ్యకత భవిష్యత్తులో మెండుగా ఉందన్నారు. సమన్వయ కర్తలుగా డాక్టర్ కే. కుమార్ , ఎలక్ట్రికల్ విభాగాధిపతి డాక్టర్ లక్ష్మి దేవి ఉన్నారు.

అండర్ బ్రిడ్జి ఏర్పాటుకు రైల్వే శాఖ ఆమోదం

తిరుపతి టౌన్ : హీరోహొండా షోరూం ఎదురుగా ఉన్న రైల్వే క్రాసింగ్ అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ కు రైల్వే శాఖ ఆమోదం లభించింది. దీంతో 12.23 కోట్ల రూపాయల వ్యయంతో రైల్వే అండర్ గ్రౌండ్ బ్రిడ్జ్ నిర్మాణం జరగనుంది. నగర వాసులకు ఎన్నో ఏళ్లుగా ఈ రైల్వే క్రాస్ పెద్ద సమస్యగా ఉండడంతో తిరుపతి ఎంపీ గురుమూర్తి ప్రత్యేక చొరవ తీసుకుని రైల్వే అధికారులతో చర్చించి మంజూరు చేసిన సందర్భంగా వారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి పేర్కొన్నారు.

'ఆడుదాం..ఆంధ్ర'కు దాతలు సహకరించాలి : కలెక్టర్

అధికారులతో సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆడుదాం –ఆంధ్ర కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతం నుండి రాష్ట్ర స్థాయి వరకు గల యువతలోని క్రీడాస్ఫూర్తిని పెంపొందించడం, వారిలో క్రీడాకారులను గుర్తించడం అని ఈ కార్యక్రమానికి సామాజిక బాధ్యతగా పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు ఇతర దాతలు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు.

సోమవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఆడుదాం– ఆంధ్ర కార్యక్రమం అమలు కొరకు ఏర్పాట్లపై సి ఈ ఓ, సెట్విన్ మురళి కష్ణ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. తిరుపతి జిల్లాలో 691 గ్రామ వార్డు సచివాలయ పరిధిలో సుమారు ఒక లక్ష 57 వేల 548 మంది క్రీడాకారులు, మండల స్థాయిలో 78,774 మంది క్రీడాకారులు, నియోజకవర్గ స్థాయిలో 3,876 మంది క్రీడాకారులు, జిల్లా స్థాయిలో 798 మంది క్రీడాకారులు, రాష్ట్రస్థాయిలో 114 మంది క్రీడా కారులు పాల్గొననున్నారు అని అన్నారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనుటకు వచ్చే క్రీడాకారులకు భోజన వసతికి, ఇతర సదుపాయాలకి పారిశ్రామిక వేత్తలు, ఇతర దాతలు నిధుల రూపేణా, వస్తు రూపేణా కానీ సహకారం అందించాలని కోరుతూ జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రతాప్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ నరేంద్ర, డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ రామకష్ణ రెడ్డి, డిప్యూటీ జెడ్ఎం ఏపీఐఐసి జవహర్ పరిశ్రమలు ఇతర యాజమాన్యాలతో సమన్వయం చేయాలని వారికి సూచించారు.

ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ శ్రీహరి, డా.అరుణ సులోచన పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

ప్రజాశక్తి–తిరుపతి(మంగళం):

తిరుపతి నగర పరిధిలోని వెంకటరమణ గుండె, మెటర్నటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి మంచి స్పందన వచ్చి విజయవంతం అయ్యిందని స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ ఆర్.నిరుపమ తెలిపారు. కోడూరులోని చిట్వేల్ మార్గంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో అక్కడి ప్రజలకు ఇసిజి, బిపి, మధుమెహం, గుండెకు స్కానింగ్, గర్భిణీ స్త్రీలకు ఉచిత స్కానింగ్, సంతానం లేని వారికి పరీక్షలు మొదలైన వైద్య పరీక్షలను చేసి ఉచితంగా మందులను పంపిణీ చేసామన్నారు. సీనియర్ గుండె వైద్య నిపుణులు డాక్టర్ సి.వెంకటరమణ మాట్లాడుతూ నేడు ప్రజల్లో వచ్చిన ఆహారపు అలవాట్లతో వ్యాది గ్రస్థులుగా మారుతున్నారు. శరీరానికి వ్యాయామం చాలా అసరమన్నారు.

ఉచిత శస్త్ర చికిత్సలకు 71 మంది ఎంపిక

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: స్విమ్స్ లో టిటిడి ప్రాణదాన పథకం కింద నిర్వహించే ఉచిత ఆపరేషన్‌లకు 71 మంది పేద రోగులను ఎంపిక చేసినట్లు టిటిడి జేఏవో సదా భార్గవి తెలిపారు. స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వి. కుమార్ ఆధ్వర్యంలో ప్రాణదాన కమిటీ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ 71 మంది పేద రోగులను ఉచిత శస్త్ర చికిత్సలకు ఎంపిక చేశారన్నారు. రోగుల ఆరోగ్య స్థితిగతులను, బియ్యం కార్డు కలిగి దారిద్ర్య రేఖకు దిగువన జీవిస్తున్న నిరుపేదలను, వారి అర్హతల ఆధారంగా ఉచిత ఆపరేషన్లు వివిధ విభాగాలలోఎంపిక చేశామన్నారు. కార్డియో థొరాసిక్ 13, జనరల్ సర్జరి-01, మెడిసిన్-02, మెడికల్ అంకాలజీ- 01, నెఫ్రాలజి 06, న్యూరాలజీ -06 న్యూరో సర్జరీ-19, గైనకాలజి-01, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజి 14, రేడియేషన్ ఆంకాలజి -4, సర్జికల్ ఆంకాలజి -4 మొత్తం 71 మంది రోగులను ఉచిత శస్త్రచికిత్సలకు ఎంపిక చేశామన్నారు. ఈ సమావేశంలో రవి ప్రసాద్, నర్మద, డాక్టర్ కోటిరెడ్డి, డాక్టర్ రవికుమార్, డాక్టర్ వినోద్ భాను, డాక్టర్ నందగోపాల్, ప్రవీణ్ కుమార్, శివరామ్, సింధూ, హర్షవర్ధన్. దేవిక రెడ్డి, డాక్టర్ నరేంద్ర, సుబ్రమణియన్, సురేఖ పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో కట్టుదిట్టమైన భద్రత రూపొందించాలి

జిల్లా సెబ్ నోడల్ అధికారి రాజేంద్ర

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: బ్రహ్మోత్సవాల్లో కట్టుదిట్టమైన భద్రత ప్రణాళిక రూపొందించాలని జిల్లా సెబ్‌నోడెల్‌అధికారి రాజేంద్ర అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ అతిథి గృహం సమావేశ మందిరంలో తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో అధికారులతో సోమవారం నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సెబ్ నోడల్ అధికారి. రాజేంద్ర జిల్లా సెబ్ అధికారులతో సమావేశమై గత నెలలో ఛేదించిన కేసు వివరాలు గురించి తెలుసుకొని, ఆ సమయంలో ఎదురైన సవాళ్లను, లోటు పాట్లను సరి చేసుకుంటూ, రాబోయే బ్రహ్మోత్సవాల సమయంలో మరింత కట్టుదిట్టమైన ప్రణాళిక రూపొందించి ముందుకు వెళ్లాలన్నారు. తిరుపతి నగరంతో పాటు జిల్లాలో నాటుసారా, గంజాయి వంటి మత్తు పదార్థాలు లేకుండా సమూలంగా అరికట్టేందుకు, అందూ కంకణం కట్టుకొని, అహర్నిశలు పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఖచ్చితంగా పాటించవలసిన ప్రణాళికను సవివరంగా సెబ్ అధికారులకు వివరించి దిశా నిర్దేశం చేశారు. నాటు సారా తయారీ పై ఉక్కు పాదం మోపి తయారీదారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా, అవి కలిగి ఉండటం రెండూ చట్ట ప్రకారం నేరం అని అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పీడీయాక్టు బనాయించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. పాత నేరస్తులను మండల మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి బైండోవర్ చేసి ఎప్పటికప్పుడు కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఎన్‌డిపిఎస్ కేసుల్లో ప్రమేయం ఉన్న నిందితులపై ఉక్కు పాదం మోపి, గంజాయిని సమూలంగా నిర్మూలించే లక్ష్యంతో సిబ్బంది కలిసికట్టుగా పని చేయాలన్నారు. సెబ్ స్టేషన్ పరిధిలోని ఐడి-లిక్కర్, గంజాయి, ఎన్ డి పి ఎల్ అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. ప్రవృత్తి మార్చుకోని పాత నేరస్తులపై పీడీ చట్టాన్ని ప్రయోగించి మరింత కఠినమైన కేసులు నమోదు చేయాలన్నారు. కేసుల్లో ప్రమేయం ఉండి ఇంకా అరెస్టు కాని నిందితులను వెంటనే అరెస్టు చేసేందుకు తగిన కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు. పెండింగ్ ఇన్వెస్టిగేషన్ కేసుల దర్యాప్తును త్వరగా ముగించి తక్షణమే చార్జ్ షీట్ ను ఫైల్ చేయాలని, జిసిఆర్ కేసుల్లో వెంటనే దర్యాప్తును త్వరగా ముగించి తక్షణమే చార్జ్ షీట్ ను ఫైల్ చేసేందుకు సిద్ధం చేయాలన్నారు. ఈ నెల 18నుంచి 26వ తేదీ వరకు నిర్వహించే శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల తనిఖీల నిమిత్తం తిరుపతి జిల్లా నుంచే కాక ఇతర జిల్లాల నుంచి సుమారు 124 మంది సిబ్బందిని నియమిస్తూ తిరుపతి నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా సెబ్ నోడల్ అధికారి ఎ.రాజేంద్ర తెలిపారు.

పోషకాహార వారోత్సవాల్లోపాల్గొన్న అంగన్‌వాడీలు

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకాహార వారోత్సవాలు

ప్రజాశక్తి -ఏర్పేడు: మండలంలోని పాపానాయుడు పేట గ్రామ పంచా యతీలో గ్రామ సర్పంచ్ లలితా కరుణాకర్, రేణిగుంట ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషకా హార వారోత్స వాలు నిర్వహిం చారు. ఈ కార్యక్ర మంలో పోషకా హారం గురించి గర్భవతులకు, బాలింతలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో పాపా నాయుడు పేట పీహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శిల్ప, సిహెచ్‌ఓ లలిత , పి హెచ్ ఎన్ అన్నపూర్ణ , ఫిమేల్ సూపరువైజరు మంజుల , మేల్ సూపరువైజర్ సుబ్రమణ్యం , సర్పంచ్ లలిత కరుణాకర్ , మాజీ సర్పంచ్ ఎస్ఎస్ సుబ్రహ్మణ్యం , ఐసిడిఎస్ సూపరువైజర్ భారతి పాల్గొన్నారు.

దుస్తులు పంపిణీ చేస్తున్న వైసిపి నాయకులు

ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినం సందర్భంగా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి- ఏర్పేడు: రాజ్యసభ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూ దన్ రెడ్డి ఆదేశాలతో ఏర్పేడు మండల వైసిపి ఇన్‌చార్జ్ గున్నేరి కిషోర్ రెడ్డి సహకారంతో ఏర్పేడు మండల అధ్యక్షుడు పాతగుంట గురువారెడ్డి, పాతవీరాపురం గ్రామం ఎస్టి కాలనీ లో పేద ప్రజలకు దుస్తులు, పండ్లు పంపిణీ చశారు. ఈ కార్యక్రమంలో రెడ్డివారి మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మునిరత్నం రెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: మండలానికి చెందిన గజ సింగరాజపురం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దేవి కు టుంబ సభ్యులకు రూ.50 వేలు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సోమవారం అందించారు. ఈ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దారు మధుసూదన్ రావు, ఎస్ఐ వెంకటేశ్వర్లు, భాస్కర్ నాయుడు, తప్పయ్య, మోహన్, చలపతిరాజు, సుబ్రహ్మణ్యం రెడ్డి, ఏలుమలై , మాధవన్ పాల్గొన్నారు.

అవార్డుగ్రహీతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

అవార్డు గ్రహీత మల్లేశ్వరికి సన్మానం

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు జడ్పీ హైస్కూ ల్లో అవార్డు గ్రహీత హిందీ పండిట్ మల్లేశ్వరి ని పిచ్చా టూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యా యుల బృందంతో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూ లం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని విద్యార్థులకూ యోగ క్రమశిక్షణ నేర్పించే విధంగా ఉపాధ్యాయులు ముందుండాలని రాబోయే రోజుల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులే దేశ విదేశాల్లో గొప్పగా రాణిస్తారని ఇలాంటి అవకాశాలు విద్యార్థులకు కల్పిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యుగంధర్ రాజు, ఉపాధ్యా యుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

రేపు జగనన్నకు చెప్పుకుందాం.. స్పందన ఫిర్యాదుల స్వీకరణ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్నకు చెబుదాం.. స్పందన ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యరకమం ఈనెల 13న బుధవారం ఎడికె కళ్యాణ మండపంలో (పున్నమి సర్కిల్) వద్ద ఉదయం 10గంటలకు తిరుపతి కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులు, పుత్తూరు పురపాలక సంఘం, పుత్తూరు మండల స్థాయి (రూరల్) అధికారులు , పుత్తూరు పురపాలక సంఘ చైర్ పర్సన్, వైస్-చైర్ పర్సన్స్, వార్డు సభ్యులు, కో-ఆప్షన్ సభ్యులు, ఎంపిపిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు హాజరుగుతారని కమిషనరు కే ఎల్ ఎం రెడ్డి తెలిపారు. జగనన్నకు చెబుదాంలో ప్రజా ఫిర్యాదులను గుణాత్మకంగా సత్వరం పరిష్కరిస్తామని తెలిపారు. పుత్తూరు పురపాలక సంఘ పట్టణ ప్రజలు, పుత్తూరు (రూరల్) మండల ప్రజలు పాల్గొని ఫిర్యాదులు పరిష్కరించుకోవాలన్నారు.

ఎస్వీయూలో పుస్తకావిష్కరణ

ఎస్‌వియులో పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న రాజా రెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : బ్రదర్ వుడ్ డేను పురస్కరించుకుని వివేకానంద కేంద్ర కన్యాకుమారి తిరుపతి చాప్టర్ ఎస్వీయూలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద కేంద్ర వారి 'స్పిరిచువలైజింగ్ లైఫ్ డైమెన్షన్ ఆఫ్ సాధన ఆఫ్ సర్వీస్' ఇంగ్లీష్ గ్రంధ తెలుగు అనువాదం "ఆధ్యాత్మికతతో నిత్య జీవితం సేవ సాధన పరిమాణాలు'ను శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య రాజా రెడ్డి ఉపకులపతి చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళనంలో వివేకానందుడు ప్రసంగం ప్రకారం ప్రపంచ ప్రజలందరూ సోదర భావంతో మెలగాలని తద్వారా విశ్వశాంతి కలుగుతుందన్నారు. వికెకె తిరుపతి చాప్టర్ ప్రముఖ్ డాక్టరు హరికృష్ణ మాట్లాడుతూ ఈ అద్వితీయమైన వివేకానందుని ప్రసంగంకు విశ్వం దాసోహమై ఈ దినాన్ని ప్రపంచ బ్రదర్ వుడ్ డే గా నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ప్రాంత సహప్రముఖ్ మారుతి మోహన్ రెడ్డి, ఎస్ వి యు అధ్యాపకులు డా. నాగరాజశ్రీ, డాక్టర్ అమరేశ్వరి, ఆర్కే విద్యా సంస్థల అధినేత రామకృష్ణారెడ్డి, సేంద్రియ వ్యవసాయ దారుడు గంగాధర్, కౌటిల్య ప్రేమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదినం

ప్రజాశక్తి - క్యాంపస్ : పార్లమెంటు ప్యానెల్ స్పీకర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలను వైసిపి విద్యార్థి నాయకులు విహరి ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలను గత 22 సంవత్సరాలుగా పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నామని, మిథున్‌రెడ్డి 48వ జన్మదిన సందర్భంగా ఎస్వియు ప్రధాన ద్వారం వద్ద భారీగా బాణసంచా పేల్చి 48 కేజీల కేకు కట్ చేసి రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. పేదల ఆరోగ్య నిలయమైన రుయా ఆస్పత్రికి 70 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. మజ్జిగ వితరణ చేశారు. యువ నాయకులు పెద్దిరెడ్డి సుధీర్ రెడ్డి , రాయలసీమ విద్యాసంస్థల అధినేత వై ఆనంద రెడ్డి, జిల్లా కార్మిక సంఘం అధ్యక్షులు బీరేంద్ర వర్మ ముఖ్య అతిథులుగా విచ్చేసి కేక్ కట్ చేసి వారు రక్తదానం చేసి వారి అభిమానం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ఎన్ రాజేష్, ప్రదీప్ రెడ్డి, బోధనేతర సిబ్బంది నాయకులు ప్రసాద్ రెడ్డి, గోపి ,మురళి, భరత్ రెడ్డి , విద్యార్థి నాయకులు మురళీధర్, సురేష్ నాయక్, కిషోర్ దాస్, హేమంత్ కుమార్ రెడ్డి , శివకృష్ణ యాదవ్, సదాశివ,కేశవరెడ్డి, సుధాకర్ రెడ్డి,రమణారెడ్డి , హరికృష్ణ, నారాయణ, చందు ,పవన్ యాదవ్ ,గౌతమ్, పురుషోత్తం, పవన్,సతీష్ పాల్గొన్నారు.

తాగునీటి బోరుకు తక్షణమే మరమ్మతులు

ప్రజాశక్తి -పుత్తూరు టౌన్ : రూరల్ మండలంలోని రామకృష్ణాపురం గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో. మరమ్మతు కు గురైన తాగునీటి బోరును గ్రామ సర్పంచ్ వివిధ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మరమ్మతు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో తాగు నీటికి కొరత లేకుండా బోరు మోటారు మరమ్మతు గురైన విషయం తెలిపితే వెంటనే ప్రభుత్వం నిధులు లేకపోయినా తన సొంత నిధులతో ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అంతే కాకుండా పంచాయతీ పరిధిలో ఏ సమస్యలు ఉన్న వెంటనే స్పందించి తక్షణమే చర్యలు తీసుకుంటామని పంచా యతీల్లో నూత నంగా పెన్షన్లను పంపిణీ చేశామ ని తెలిపారు. ఈ కార్యక్ర మం లో వైస్ ఎంపీపీ మునస్వామి రెడ్డి, వెల్ఫేర్ సెక్రటరీ ఇంద్రజిత్, హరినాథ్ పాల్గొన్నారు.

మరుగుదొడ్ల క్లీనింగ్ పరికరాలు పంపిణీ

ప్రజాశక్తి-పాకాల: ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాలు రోజుకు మూడు సార్లు మరుగుదొడ్లు శుభ్రం చేయాలని ఎంఈఓ బాబ్జి అన్నారు. స్థానిక మండల విద్యా శాఖాధికారి కార్యాలయంలో ఎంఇవో 2 లింగయ్య తో కలసి సోమవారం ఆయాలకు టాయిలెట్స్ శుభ్రం చేసే వస్తువులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసే ఆయాలు రోజుకు 3 సార్లు టాయిలెట్స్ క్లీన్ చేయాలన్నారు. తరగతి గదులు, పాఠశాల అవరణం కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత ఆ ప్రాంతం క్లీన్ చేయాలన్నారు. వారికి నెలకు ఆరు వేల రూపాయలు నెలనెలా వారి ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోంద న్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు టాయిలెట్స్ ఫోటోలను ఐఎంఎంఎస్ యాప్‌లో ప్రతి రోజూ అప్‌లోడ్ చే యా లన్నారు. ప్రతి పాఠశాల లోనూ బాలబాలికలకు విడివిడిగా మరుగుదొడ్లు ఉన్నందు వల్ల వాటిని విద్యార్థులు వినియోగిం చుకునేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. టాయిలెట్స్ వినియోగించిన తర్వాత కాళ్ల చేతులు శుభ్రం చేసుకో వాల న్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఆయాలు, సిఆర్‌పిలు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఈఓపిఆర్‌డి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - బాలాయపల్లి : ఈఓపిఆర్‌డిగా శ్రీనివాసులు బాధ్యతలు సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా డిపిఒ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై పాలయిపల్లి మండల ఈవో పీఆర్డిగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. పంచాయతీల అభివృద్ధికి తాము పని చేస్తామన్నారు.

పసుపులేటి జన్మదినం సందర్భంగా అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా పసుపులేటి కిషోర్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - కోట : కోట మండలంలో శ్రీ ప్రగతి విద్యాసంస్థల చైర్మన్ పసుపులేటి కిషోర్ జన్మదిన సందర్భంగా సోమవారం కోట టౌ న్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కోట పట్టణంలోని వినాయక స్వామి గుడి లో150 మంది అన్నదానం చేశారు. అనంతరం కోట టౌన్ రోటరీ క్లబ్ అధ్యక్షులు జమ్మి ప్రసాద్ మాట్లా డుతూ రోటరీ క్లబ్ ద్వారా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయనున్నామని తెలిపారు. అన్నదానం నిర్వహిం చడం సంతోషదాయకమన్నారు. లక్ష్మీ గణపతి దేవ స్థానంలో పసుపులేటికిషోర్ దాతృత్వంతో అన్న ప్రసాద సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు పెల్లేటి గోపాల్ రెడ్డి, వంశీ, రవి వర్మ, వెంకయ్య, సజ్జా విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం చేస్తున్న వైసిపీనాయకులు

పేదలకు అన్నదానం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని వైసిపి ఎస్‌సి విభాగం రాష్ట్ర కార్యదర్శి మల్లారపు మధు ఆధ్వర్యంలో సోమవారం రుయా ఆసుపత్రి వద్ద పేదలకు అన్నదానం చేశారు. దీనికి ముందు కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా మల్లారపు మధు మాట్లాడుతూ పేద బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అని తెలిపారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయన ఆయురా రోగ్యాలతో నిండు నూరేళ్ళ వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అశేష ప్రజాదరణతో భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించి ప్రజా సంక్షేమానికి సేవలు అందించాలని కోరారు. అనంతరం సుమారు రెండు వేల మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్‌సి విభాగం నేతలు రాజేష్, కుమార్, బాల, నాగేంద్ర, గిరి, వెంకటరమణ, కుసుమకుమారి, ప్రసాద్ చిత్తూరు జిల్లా బీఎస్ సంఘం అధ్యక్షులు నాగరాజు గౌడ్ పాల్గొన్నారు.

వెంపులూరుబాబు రావును సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

వెంపులూరు బాబురావుకు సన్మానం

ప్రజాశక్తి - కోట : శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానానికి వెంపులూరు బాబురావు అలు పెరగని సేవలు చేస్తుం డడంతో శ్రీ కోటమ్మ తల్లి దేవస్థానం ఆలయ ధర్మకర్త నల్లపురెడ్డి జగన్‌మోహన్ రెడ్డి ఆయన సేవలను గుర్తించి శ్రీ కోటమ్మ తల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన సభా వేదికపై కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేతుల మీదగా శాలువా కప్పి మెమొంటో ను అందించారు. అనంతరం నల్లపురెడ్డి జగన్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వెంపులూరు బాబూరావు శ్రీ కోటమ్మ తల్లి దేవస్థాన అభివృద్ధి కోసం అన్నీ విధాలుగా పనుల్లో చురుకుగా పాల్గొనడమే కాకుండా తానున్నానని భరోసా ఇచ్చేవాడని తెలిపారు. అనంతరం వెంపులూరు బాబురావు ని పలువురు ముఖ్య నేతలు అభినందించారు.

నిమ్మ చెట్లు పీకేశారు.. పోలీసులకు బాధితుడు ఫిర్యాదు

ప్రజాశక్తి - బాలాయపల్లి : మండలంలోని అలిమిలి గ్రామానికి చెందిన కావూరు పెంచలమ్మ అప్పులు చేసి సాగు చేసుకుంటున్న నిమ్మ చెట్లు అదే గ్రామానికి చెందిన చిన్న సిద్దయ్య బెదిరించి ఆదివారం పీకేశారని పోలీసులకు ఫిర్యాదు చేసిన సంఘటన ఆలస్యంగా సోమవారం వెలుగు లోకి వచ్చింది. బాధితుల కథనం మేరకు.. అప్పులు చేసి రూ.3 లక్షలు, రూ.2ల లక్షలు వడ్డీకి తెచ్చి పొలం కొనుగోలు చేసి జీవనా ధారం కోసం నిమ్మ చెట్లు వేసుకుంటే ఆ చెట్లు బెదిరించి పిరికే శారని విలపించారు. ' నేను అధికార పార్టీ నాయకుడిని..ఏమనుకుంటున్నావు? నీ అంతు చూస్తాం..' అని బెదిరించారు. కేసు పెడితే ఏమవుతుంది..నేను ఎవరో తెలుసా అధికార పార్టీ నాయకుడిని ఆ మాట వినకపోతే నీ అంత చూస్తా.. నా అనుమతి లేకుండా నిమ్మ చెట్లు ఎందుకేస్తావ్? ' అంటూ బెదిరిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ఎటువంటి ఆధారం లేదని అధికారులు, పోలీసులే సాయం చేయాలని కోరారు.

జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అవధాన సదస్సు ప్రారంభం

సదస్సులో ప్రసంగిస్తున్న అవధానులు

ప్రజాశక్తి - క్యాంపస్ : తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో నాలుగు రోజుల జాతీయ స్థాయి అష్టావధానం, శతావధానం, సహస్రావధానం చేస్తున్న అవధాన పండితుల సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఈ సదస్సులో వివిధ రకాలైన అవధాన ప్రక్రియల గురించి విస్తృతంగా పండితులు ప్రసంగిస్తారు. అవధాన కళను పెంచి పోషించడానికి అవసరమైన సలహా సూచనలను అందజేస్తారు. యువతరంలో అవధానాన్ని గురించిన అవగాహనను పెంచి ఈ ప్రక్రియలో ప్రతిభావంతులు పాల్గొనేలా చేయడం ఈ సదస్సు ఉద్దేశ్యం. నేత్రావధానం, ఘంటావధానం, గణితావధానం, తాలావధానం మొదలైన అరుదైన అవధానాలను వీడియో మాధ్యమంగా చిత్రీకరించనున్నారు. దేశం నలుమూలలలో ఉన్న అవధాన పండితులను గుర్తించి సత్కరించడం ఈ సదస్సు ఉద్దేశ్యం. కేంద్ర శిక్షణ మంత్రిత్వ శాఖ, హర్యానాలోని రిషి హుడ్ యూనివర్సిటీ, తిరుపతి రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయం సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమం తిరుపతిలోని రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో 11 సెప్టెంబర్ 23 నుండి 14 సెప్టెంబర్ 23 వరకు నాలుగు రోజులపాటు జరగనుంది. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం విశ్వవిద్యాలయంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి ఎస్ ఆర్ కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. సెంటర్ ఫర్ హ్యూమన్ సైన్సెస్ రిషి హుడ్ యూనివర్సిటీ, హర్యానా డైరెక్టర్ అయిన ప్రొఫెసర్ సంపదానందం మిశ్ర ఈ సదస్సు ఉద్దేశం వివరించారు. ఈ కార్యక్రమానికి శతావధానీ ధూళిపాల మహదేవమణ అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రపతి పురస్కార గ్రహీతలు ఆచార్య కొంపెల్ల రామ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం కుల సచివులు కమాండర్ చల్లా వెంకటేశ్వర, విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ఆచార్య పి.వి.రాఘవాచార్యులు , విశ్వవిద్యాలయం ఆచార్యులు అధ్యాపకులు విద్యార్థులు అష్టావధాన పండితులు పాల్గొన్నారు.

టీడీపి ఎస్‌టి నేతలపై కేసులు నమోదు అన్యాయం

- ఎస్‌టి సెల్ ప్రధాన కార్యదర్శి చెంచయ్య

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఉప ముఖ్యమంత్రి పీడిక రాజన్న దొర పై అవినీతి ఆరోపణలు చేశామని టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారు నాయక్ పై అక్రమ కేసులు బనాయించడాన్ని ఖండిస్తున్నామని టిడిపి పార్లమెంటరీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చెంచయ్య అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రాజన్న దొర టిడిపి గిరిజన కార్యకర్తలను మోసం చేస్తున్నారని తాము చేసిన ఆరోపణలపై చర్చలకు సిద్ధమా' అని ప్రశ్నించారు. చర్చకు సిద్ధం అయితే 'గిరిజనులను మోసం చేయలేదని చర్చలకు వస్తారా?' లేదా?' అయితే కేసులను ఉపసంహరించుకోవాలని లేకుంటే పేటీఎం బ్యాచ్ అందరూ గిరిజనులు మోసం చేస్తామని ఒప్పుకునే దమ్ము ధైర్యం వుందా?' అలా తాము గిరిజనులను మోసం చేయలేదని చర్చల్లో నిరూపించుకోవాలన్నారు. లేకుంటే నాడు టిడిపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఓర్వలేక ఇప్పుడు వైసీపీ ప్రభుత్వం ఏపని చేయకపోయినా కేసులు బనాయించి చంకలు గుద్దుకుంటున్నా రన్నారు. ఇకనైనా పద్ధతి మార్చుకుని గిరిజనులకు న్యాయం జరిగేలా చేయాలని కోరారు.

In The Court of the Principal Senior Civil Judge, Tirupati
O.S.No.147/2022
గుండ్లపల్లి రెడ్డిప్రసాద్ ...వాది
V/s
సి.వి.మంజునాథ్ ...ప్రతివాది
ప్రతివాదికి దావా సమన్లు
సి.వి.మంజునాథ్ తండ్రి సి.వెంకటరమణ, ప్లాటు నెం.202, గ్రాండ్ వరల్డ్ సమీపం, ఉపాధ్యాయనగర్, శృతి అపార్ట్‌మెంట్స్, వెంకటరమణ లేఅవుట్, తిరుపతి టౌన్
పై దావాను ప్రతివాది అయిన నీవు తేది. 07.03.2020న రిజిస్టర్ మార్టిగేజ్ అప్పు రూ.25,00,000 అసలు, వడ్డీ వసూలు నిమిత్తం పై దావాను వేసియున్నారు. సదరు దావా నందు ప్రతివాది అయిన నీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనుటకు గాను కోర్టువారు **05.10.2023** తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు తేదీన పగలు 10.30 గం॥ నేరులోగాని లేక వకీలు ద్వారా హాజరై నీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనవలసినది. లేనియెడల నీ పరోక్షముగా తీర్మానించబడును.
వాయిదా తేది 05.10.2023
కఠారి కోటేశ్వర రెడ్డి, పి.మురళీబాబు
వాది తరపు న్యాయవాదులు, తిరుపతి

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PUTTUR
I.P. No. 18 of 2022
BETWEEN :
K. Sudhakar, S/o K. Payani Reddy, Door No. 7-19, Venugopala Puram Village, Taduku Post, Puttur Mandal, Tirupati District. .... Petitioner /Debtor
And
K. Ramesh & 79 others ..... Respondents / Creditors
NOTICE TO RESPONDENT. No.64
R64 : Hari Prasad, S/o Prasad, Hindu aged about 39 years Aadhar. No. Not Known, residing at Door.No. 1-119, Pillapalyam Village & Post, Renigunta Mandal, Tirupati District within the Jurisdiction of S.C.J., Tirupati.
The Petitioner filed a petition againt you R64 to declare the petition as insolvent. The above Insolvence Petition is posted for your appearance before this Hon'ble court on : 15.09.2023 in person or through your advocate at abourt 10.30 am, and file your objection if any otherwise the matter will be decided Ex-party.
Date of Hearing : 15-09-2023
SRI K. MURALI REDDY, B.Com., M.A., M.B.A., L.L.M.,
Sri T. VENKATESH, M.A., B.L.,
Smt. M. SWARAJ JYOTHI, B.A., B.L.,
Smt V. MAHESWARI, B.A., B.L.,
ADVOCATES/ PUTTUR
Contact No: 9849979898

Before The I st Addl. Motor Accident Claims Tribunal : Nellore
M.V.O.P.No. 660 / 2017
Pamidi Subhashini and others - Claimants
Versus
1. **Sk. Karimunnisa**
2. **The New India Assurance Co.Ltd.,** rep.by its D.M., Ongole
3. **V.Lakshman**
4. **M. Anand Kumar**
5. **M.Lakshmi Prasad**
6. **The Oriental Insurance Co. Ltd.,** rep.by its Branch Manager, Nellore. - Respondents

Notice to 3rd Respondent
V.Lakshman, S/o **Chenchaiah,** Chennuru Village, Gudur Mandal, SPSR Nellore District.
పై నెంబరున క్లయిమెంట్స్ మీపై నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తే15-09-2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
పి.శ్రీనివాసులు, ఎం.ఎ., ఎం.ఎల్., క్లయిమెంట్స్ తరపు అడ్వకేట్, నెల్లూరు.